# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 248 | వరంగల్ | బుధవారం, 01 జులై 2026 | పేజీలు : 02


## జూలై 5న రాజ్యాధికారి సమర భేరిసభ



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** జూలై 5వ తేదీన బోనగిరి కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో సమరభేరి సభ నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజినికవర్గం కొడకండ్ల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. రాజు బోనగిరిలో జరగబోయే రాజ్యాధికార సమరబేరి సభ ఆహ్వానపత్రం అందజేశారు. సభకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉపాధ్యక్షురాలు కోమాళ్ల మంజుల గౌడ్ (స్వర్ణక్క) హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో సింధారం రవీంధర్ TRP పాలకుర్తి సినియార్ నాయకులు, కొడకండ్ల మండలపార్టీ అధ్యక్షులు అన్నెబోయిన సాయికుమార్ మహబూబాబాద్ జిల్లా నాయకులు బండి సంతోష్ గౌడ్, పోసాని రాజేష్, బసబోయిన సందీప్, ధుండి రారేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌కు తెలంగాణ పబ్లిక్ స్కూల్

- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి, సహాయ సహకారాలతో స్టేషన్ ఘన్పూర్ నియోజవర్గానికి త్వరలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలం వెంకటేశ్వర్ల పల్లి, తీగల తండా, రాజవరం కస్తూరిభా గాంధీ పాఠశాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన చిల్పూర్, వేలేరు మండలాలలో కస్తూరిభా గాంధీ పాఠశాలలు ఉండాలని చిల్పూర్, వేలేరు మండలాలకు కేజీబీవి పాఠశాలలను మంజూరు చేయించానని తెలిపారు. నెల రోజులలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ రాబోతుందని ప్రకటించారు.విద్యాలయాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఆర్డివో, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, స్థానిక సర్పంచులు రేణుక వీరాస్వామి, సాంబరాజు, తహసీల్దార్, ఎంపిడివో, కేజీబీవి స్పెషల్ ఆఫీసర్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, విద్యార్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.






## WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# బడి బాట లక్ష్య సాధనకు కృషి చేయాలి

■ **జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా**



**జనగామ, పాలకుర్తి వాణి:** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల నమోదు శాతాన్ని మరింత పెంచేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా బడి బాట, అకడమిక్ ఫ్రేంవర్క్, అసెస్మెంట్ టూల్ కిట్, ఫాస్ట్ మ్యాథ్స్, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 7,733 మంది విద్యార్థులు కొత్తగా నమోదు కావడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. 30 శాతం కొత్త చేరికల లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది కొత్త విద్యార్థుల నమోదు విషయంలో గణనీయమైన పురోగతి సాధించడం అభినందనీయమన్నారు. ఇదే ఉత్సాహంతో మరింతగా విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. సమీక్ష సమావేశంలో విద్యాnశాఖ ఏడీ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, మండల విద్యాధికారులు (ఎంఈఓలు), తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నూతన గ్యాస్ కనెక్షన్లు

**మేనేజింగ్ డైరెక్టర్ బుర్ర అనిల్ కుమార్ గౌడ్**




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న శ్రీ షణ్ముఖ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నందు నూతన కనేక్షన్లు జులై 1 వ తేదీ నుండి వినియోగదారల కు అందుబాటులో రానున్నాయి. నూతన ఇండియన్ గ్యాస్ కనెక్షన్లు కావలసినవారు సరైన పత్రాలు తీసుకెళ్లి గ్యాస్ కలెక్షన్ పొందగలరని శ్రీషణ్ముఖ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ బుర్ర అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు. వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





# పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి కొత్త అధ్యక్షులు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లో 6ఆరు మండలాలకు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు.పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తీగారం గ్రామానికి చెందిన పోగు శ్రీనివాస్,దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దావేర అనిల్ కుమార్,కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ధారావత్ సురేష్ నాయక్, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి,తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చారీ,పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రంగు మురళి లను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులలో పేర్కొన్నారు.



# సుశీలకు నివాళులు అర్పించిన సర్పంచ్, ఉపసర్పంచ్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది గూడెల్లి సోమశేఖర్ సుశీల తల్లి అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ మృతురాలి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సలేంద్ర కళ్యాణి సందీప్, సలేంద్ర రమా సోమన్న, కమ్మగాని సుధాకర్ గౌడ్, నెమరుగోమ్ముల శ్రీనివాసరావు, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, ఎలుమ కంటి స్వప్న సతీష్, గ్రామ సిబ్బంది గాదపాక పరంజ్యోతి, గ్రామ పెద్దలు, కమ్మగాని సుక్క సారయ్య, కమ్మగాని పరశురాములు, గాదపాక సొమ్మల్లు, ఒంటెల శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ళ లక్ష్మణ్, సిబ్బంది, పాల్గొని మృతురాలికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# పంచాయతీ సిబ్బంది కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

**సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ లో విధులు నిర్వహించిన గ్రామపంచాయతీ సిబ్బంది కట్కూరి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధాకరమని గ్రామ పాలకవర్గం పేర్కొంది. ఈ సందర్భంగా ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, గ్రామపంచాయతీ తరపున రూ.10,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదపాక కిరణ్, వార్డు సభ్యులు, సలేంద్ర కళ్యాణి సందీప్, సలేంద్ర రామ సోమన్న, కమ్మగాని సుధాకర్ గౌడ్, నెమరుగమ్ముల శ్రీనివాసరావు, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, ఎలుమకంటి స్వప్న సతీష్, కుటుంబ సభ్యులు, గ్రామసిబ్బంది పాల్గొన్నారు.



# 2న హలో ఉద్యమకారుడా.. చలో ఉప్పల్..

పాలకుర్తి వాణి, పాలకుర్తి : హలో ఉద్యమకారుడా చలో ఉప్పల్ బగాయత్ భూ పోరాటం కు పాలకుర్తి నియోజకవర్గం ఉద్యమకారులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు . పాలకుర్తి చౌరస్తాలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద తెలంగాణ రక్షణ సేన జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ అనంతుల ఆంజనేయులు,అంజి చాకలి ఐలమ్మ దేశ్ముఖ రజాకారుల దొరల పెత్తందాలను తరిమినట్టుగా ఆమె స్ఫూర్తితో పాలకుర్తి ఉద్యమకారులు తరలి రావాలని పిలుపునిచ్చారు . పాలకుర్తి ఇంచార్జ మూల ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ పాలకుర్తి గడ్డ ఉద్యమాలకు అడ్డ చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్య షేక్ బందగి మలిదశ శ్రీకాంత్ చారి పాలకుర్తి మట్టిలో పుట్టిన బిడ్డలే తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో జరుగుతున్న భూ పోరాటానికి ఉద్యమకారులు అన్ని సంఘాల నాయకులు బడుగు బలహీన వర్గాలు అందరూ లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.జూలై 2వ తేదీనతరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రక్షణ సేన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ రంజిత్ కుమార్, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామా



అంజి రెడ్డి, జనగామ ఇంచార్జ్ అనంతుల అంజి మామ, పాలకుర్తి ఇంచార్జ్ మూల ప్రభాకర్ గౌడ్, పొన్నం యాకయ్య, గాండ్ల వెంకన్న జిట్టబోయిన విజయ్, గుండెబోయిన సాయికుమార్, పొలాస సోమయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులానికి ఫ్యాన్ల అందజేత



పాలకుర్తి వాణి, పాలకుర్తి : జనగామ జిల్లా పాలకుర్తి మండలం,గూడూరు గ్రామంలో డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిల సౌకర్యార్థం 10 ఫ్యాన్లను అందజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప, ఉప సర్పంచ్ గుగ్గిళ్ళ కళ్యాణ్,ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అసిఫాకి ఫ్యాన్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు మెంబర్ చెరుపల్లి కుమారస్వామి, డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ సభ్యులు లింగంపల్లి రామస్వామి, చిక్కుడు రాములు, అనుముల మహేందర్, బెల్లి సంపత్, పులి కొమురెల్లి పాఠశాలకు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341